మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

## ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించాలి

**నారాయణపేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** 2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియ పకడ్బందీగా జరగాలి. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలనను నాలుగు కేటగిరీలుగా విభజించి అనుసరించాల్సిన ప్రమాణాలను వివరించారు. కేటగిరీ ఏ: రెండు జాబితాల్లో పేరు ఉంటే అదనపు డాక్యుమెంట్లు అవసరం లేదు కేటగిరీ బి: 2002లో పేరు లేకపోయినా 1987లోపు పుట్టినవారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒకటి సమర్పించాలి కేటగిరీ సి 1987,2002 మధ్య పుట్టినవారు స్వీయ డాక్యుమెంట్ కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ సమర్పించాలి. కేటగిరీ డి 2004 తరువాత జన్మించి 2025 జాబితాలో పేరు ఉన్నవారు స్వీయ డాక్యుమెంట్ తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరి ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించి ఈ నెల 24వ తేదీలోపు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శీను, సంచిత్ గాంగ్వర్, ఆర్డీఓ రామచంద్రనాయక్, తహసీల్దార్ అమరేంద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మృతదేహాన్ని అడవీలో మార్గమధ్యలో వదిలేసిన 108 సిబ్బంది

## 108 సిబ్బంది నిర్లక్ష్యం..

**మృతదేహాన్ని అడవి మధ్యలో వదిలేసిన వైనం**

**మహబూబ్ నగర్ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతిచెందిన మహిళ**

**అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆగ్రహం**

**లింగాల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి, ఒకవేళ మృతి చెందితే తన స్వగృహానికి చేరవలసిన మృతదేహాన్ని మహబూబ్ నగర్ 108 సిబ్బంది నిరక్ష్యం వల్ల అడవిలో మార్గమాధ్యంలోనే మృతదేహాన్ని వదిలేశారు. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని ఈర్లపెంటకు చెందిన మండ్లీ గురువమ్మ(29) అనారోగ్యంతో బాధపడుతూ గత 10 రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో, ఆమె పరిస్థితి బట్టి మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ ఆసుపత్రికి పంపించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఆమె మృతి చెందింది. 108 సిబ్బంది గురువమ్మ మృతదేహాన్ని శుక్రవారం తెల్లవారుజామున తరలిస్తూ శ్రీశైలం రహదారిపై ఫరహబాద్ చౌరస్తా వద్ద –మిగతా4లో..



పోలీసులు పట్టుకున్న ఆవులు, గేదేలు

## కబేళాలకు తరలిస్తున్న ఆవుల పట్టివేత.. కేసు నమోదు

**- ఊర్కొండ మండలంలో**

**పోలీసులు పట్టుకున్న 25 ఆవులు, 46 కోడె దూడలు**

**ఊర్కొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కబేలకు తరలిస్తున్న ఆవులు, కోడెదూడలను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ లచ్యనాయక్ తెలిపిన వివరాల – మిగతా4లో..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**బాలానగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో కలెక్టర్ విజయేందిర బోయి జనరల్ బాలికల పాఠశాల, కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా ల ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల వంటగదిని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన రుచి, సుచి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు..



- రైతులకు న్యాయమైన మద్దతు ధర అందేలా చర్యలు
- కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత...
- పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్ల పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో, వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ విధానాల ప్రకారం న్యాయమైన మద్దతు ధర పొందేలా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. జిల్లాలో 2 లక్షల 75 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు జరిగిందని, 33 లక్షల క్వింటాళ్ల కాటన్ దిగుబడి కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారుల అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా, రైతులు ఇచ్చిన పత్తి బరువు ఖచ్చితంగా నమోదు కావాలని ఆయన ఆదేశించారు. అలాగే రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరగాలని, ఇందుకోసం పారదర్శక వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, వసతి, తూకం యంత్రాలు, గోదాములు వంటి సదుపాయాలు సమగ్రంగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ స్పష్టంచేశారు. అంతేకాకుండా, పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కమిటీ ప్రతి మండలంలో పత్తి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, వాస్తవ ఉత్పత్తి వివరాలను సేకరించి ఖచ్చితమైన సగటు లెక్కించనుంది. రాష్ట్ర సగటు దిగుబడికి 10 శాతం మించి ఉంటే, ఆ వివరాలు ప్రత్యేక ధ్రువీకరణ తర్వాత మాత్రమే ఆమోదం పొందుతాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, మధ్యవర్తులు లేదా అక్రమంగా పత్తి కొనుగోలు చేసే వారి ప్రభావానికి లోనుకాకూడదని కలెక్టర్ సూచించారు. పారదర్శకమైన విధానాల ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం అందించే మద్దతు ధర వారి చేతుల్లోకే చేరేలా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లా మార్కెటింగ్ అధికారి సిరంజిత్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ కంటే మిన్నగా

## ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

- ఒకటవ తరగతి నుంచే డిజిటల్ కంప్యూటర్ క్లాసులు
- ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు
- అందరి మన్నల్ని పొందినవాడే నిజమైన ఉపాధ్యాయుడు
- ఉపాధ్యాయుని పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో డీఈఓ ప్రవీణ్‌కుమార్



మద్దిగట్ల యూపీఎస్‌లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ ప్రవీణ్‌కుమార్

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచే కంప్యూటర్ డిజిటల్ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని, విద్యలో ప్రైవేట్ కంటే మిన్నగా ప్రభుత్వ బడుల్లో విద్యావిధానం కొనసాగు తుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం భూత్పూర్ మండలం మద్దిగట్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విమరణ పొందుతున్న భూత్పూర్‌కు చెందిన సత్తూర్ బాలరాజుగౌడ్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి డీఈఓ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మండల పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సన్మాన కార్యక్రమం లో 24ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉపాధ్యాయుడిగా మంచి సేవలందించిన బాలరాజు-జ్యోతి దంపతుల్ని డీఈఓ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఈఓ ఉషారాణి, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డిలు పదవీ విరమణ పొందుతున్న సత్తూర్ బాలరాజుగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలతో కంప్యూటర్ విద్యా విధానాన్ని ఈ ఏడాది నుంచి ఒకటవ తరగతి నుంచే డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మనిషి పుట్టుకకు చావు తప్పదన్నట్లు ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని – మిగతా4లో..

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా

- ఒక్కో ట్రాక్టర్కు మూడు ట్రిప్పులకు అనుమతులు
- 10 ట్రిప్పులకు పైగా తరలింపు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ పోలీస్ అధికారులు



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

**ఖిల్లా గణపురం సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మలికిమ్యాన్ పల్లి శివారు పెల్లి వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమంగా ఇసుక తరలింపుకు రెవెన్యూ అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారు అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని అంతాయపల్లి గ్రామ శివారులో రెవెన్యూ మైయిన్స్ వారు ఇసుక క్వారీ గత నాలుగేళ్ల క్రితం గుర్తించారు. అప్పటినుండి అక్కడి నుండే ఇసుకను రవాణా చేస్తున్నారు. ఆన్లైన్లో ట్రాక్టర్ యజమానులు కూడా అనుమతులు తీసుకున్నారు. అక్కడి నుండి ఇసుక ఆన్లైన్ రవాణా అవుతున్న కూడా, మండలానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు రెవెన్యూ అధికారుల సహాయంతో హిటాచీలు జెసిబిల సహాయంతో వందల ట్రాక్టర్లతో ఇందిరమ్మ ఇండ్లు అంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రెండు మూడు ఇసుక ట్రాక్టర్లరవాణా అనుమతులు ఇస్తూ పదుల సంఖ్యలో రవాణా చేసి ఒక్కో ట్రాక్టర్‌కు 3500 పైగా వసూలు చేసుకుంటున్నారు. ఈవ్యవహారం అంతా పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయం ముందు నుంచి వెళ్తున్న పట్టించుకునే వారు లేరు. రెవిన్యూ అధికారులు మామూలు తీసుకొని ఈ వ్యవహారం అంతా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక ట్రాక్టర్ మూడు ట్రిప్పులకు అనుమతులు తీసుకొని పది టిప్పులకు పైగా రవాణా చేస్తున్న పట్టించుకునే వారు లేరు. హిటాచీలు ఇసుకను తోడుతున్న ప్రదేశం నుండి పైభాగంలో దాదాపు 500 మీటర్లకు పైగా పిల్లి వాగులో రైతుల పొలాలన్నీ కోతకు గురవుతున్నాయని పలుమార్లు రెవెన్యూ అధికారులకు వేడుకున్న – మిగతా4లో..



లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్ సురక్ష రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

## సీఎంఆర్ నిర్ణీత గడువులో ఎఫ్‌సిఐకి అప్పగించాలి

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్**

**వనపర్తి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** రబీ సీజన్ 202425 ధాన్యం సేకరణ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను నిర్ణీత గడువులో ఎఫ్.సి.ఐ కి అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్ సురక్ష రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రబీ 2024, 25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వేగవంతం చేయాలని ఆయన మిల్లర్లకు సూచించారు. వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లింగ్ సీఎంఆర్ డెలివరీ అనేది ఒక కీలకమైన దశ అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని ఎఫ్‌సిఐ గోదాములకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. సకాలంలో సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ – మిగతా4లో..



రికార్డులను తనిఖీ చేస్తున్న డిఐజి ఎల్ఎస్ చౌహాన్

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

**జోగులాంబ డిఐజి ఎల్ఎస్ చౌహాన్**

**నారాయణ పేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** జోగులాంబ జోన్7 డిఐజి ఎల్ఎస్ చౌహాన్ శుక్రవారం నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయం కోస్గి సర్కిల్ ఆఫీస్ మద్దూరు పోలీస్ స్టేషన్‌లలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. కోస్గి పోలీస్ స్టేషన్లో గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటి రికార్డులు పరిశీలించారు. అనంతరం మద్దూరు పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు. తరువాత జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఎస్పీ డిసిఆర్‌బి హెడ్‌క్వార్టర్స్ ఆయుధాల రికార్డులు ఎంటి హోంగార్డ్స్ డాగ్‌స్క్వాడ్ తదితర విభాగాల రిజిస్టర్లను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పెండెన్సీ లేకుండా క్రమపద్ధతిలో ఉంచాలని సూచించారు. ఈసందర్భంగా –మిగతా4లో..



సమక్షంలో మాట్లాడుతున్న ఎస్పీ అన్యోన్య

## క్రమశిక్షణ, పారదర్శకతతో పనిచేయాలి : సిఐడి ఎస్‌పి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ప్రతి సభ్యుడు సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకతతో పనిచేయాలని సిఐడి ఎస్పీ అన్యోన్య ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో భరోసా, షి టీమ్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కళాబృందం సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సిఐడి ఎస్పీ అన్యోన్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలు, పిల్లల భద్రత కోసం పోలీసులు చేపట్టే ప్రతి చర్యలో భరోసా, షి టీమ్, కళాబృందం కీలక పాత్ర పోషించాలన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాల, బహిరంగ ప్రదేశాలు, గ్రామాలు, సున్నితమైన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని ఆదేశించారు. సమాజంలో మైనర్ డ్రైవింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, గృహహింస, మహిళలపై దాడులు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలను అరికట్టడానికి ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయడం, యువతలో చట్టపరమైన అవగాహన కల్పించడం ముఖ్యమని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డిఎస్పీ రమణా రెడ్డి, సిఐడి ఇన్‌స్పెక్టర్ లక్మణ్, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ మగ్దూమ్ అలీ, భరోసా ఇంచార్జ్ ఉమెన్ ఎస్సై సుజాత, అలాగే భరోసా, షి టీమ్, ఎహెచ్‌టియు సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడీల పోరాటానికి మా మద్దతు..

- ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనుకోవడం దుర్మార్గం
- బిఆర్ఎస్ హయాంలోనే 10 శాతానికి రిజర్వేషన్ల పెంపు
- మాజీ మంత్రి, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మద్దతు



నిరసనకు మద్దతుగా మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గమని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జడ్చర్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితా నుండి లంబాడీ /బంజారా / సుగలి వర్గాలను తొలగించే కుట్రకు నిరసనగా గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్త్యావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన చేపట్టిన నిరహార దీక్షకు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి హాజరై పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గిరిజన విద్యార్థి సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించే కుట్రలకు ఎవరు సహకరించబోరని ఇది అన్యాయమని లంబాడీలు రాజ్యాంగ బద్ధంగానే ఎస్టి జాబితాలో కొనసాగుతున్నారని అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచామని గుర్తు చేశారు. గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్త్యావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య చిచ్చురేపుతూ ఎస్టీ జాబితా నుంచి లంబాడలను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మోసపూరిత కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారిని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లంబాడీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నాయకులను, పార్టీలను ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. లంబాడీలపై జరుగుతున్న కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్డుకోవాలని, గిరిజన తెగల మధ్య చిచ్చురేపుతున్న వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 22న ఇదే అంశంపై హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు. నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున యావత్తు బంజారా నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, యువకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ లోకేష్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. జివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగానే లంబాడీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోత్ లక్ష్మణ్ పవార్ మాట్లాడుతూ లంబాడీలంత ఐక్యమై జాతి ద్రోహులను గుర్తించి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, నాగులు, క్రిష్ణ రెడ్డి, ఇమ్ము, శ్రీకాంత్, కరాటే శ్రీను, రఘుపతి రెడ్డి, ఫకీర్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జహంగీర్ పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, జివిఎస్ నాయకులు సంతోష్ నాయక్, జివిఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాము నాయక్, గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయక్, దాడి లంబాడి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షెరావత్ రాజేష్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ పవార్, జిల్లా కార్యదర్శి రుదావత్ రమేష్ నాయక్, గోర్ సీక్వాడి నాయకులు తిరుపతి నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు గాంగ్య నాయక్, గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ లక్షి ్మ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, తారాసింగ్, శంకర్ నాయక్, ప్రేమ్ చాంద్, కిషన్ నాయక్, అఖిల, పూజ, సరోజ, మౌనిక, సరిత, సింధు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు అండగా నిలబడుదాం

**ఆత్మకూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** అంధత్వాన్ని జయిస్తూ చదువులో దూసుకుపోతున్న అంద విద్యార్థులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు ప్రశంసిస్తున్నారు. సమ్మిళిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో అంద విద్యార్థులు కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ ఉద్యోగి అరుణ్ కుమార్ అల్పాహారం విందుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంతత్వాన్ని జయించేందుకు అంద విద్యార్థులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేసి చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అంత విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన నేపథ్యంలో ఉన్నత విద్యను అభ్యసించే విషయంలో కూడా అంత విద్యార్థులు విజయం సాధించేందుకు తోడుగా పట్టణానికి చెందిన ప్రముఖులు మరియు వ్యాపారవేత్తలు చేయూతనందించాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేశారు.


ఆత్మకూరులో అంద విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న దృశ్యం

## ఆయిల్ ఫామ్ మామిడి తోటలను పరిశీలించిన హార్టికల్చర్ అధికారులు

**వీపనగండ్ల సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆయిల్ పామ్ మరియు మామిడి తోటలను కెవికె శాస్త్రవేత్త సురేష్ కుమార్ ఉద్యానవన అధికారులు కృష్ణయ్య సురేష్ శివతేజ కలిసి శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త సురేష్ కుమార్ రైతులకు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఆయిల్ పామ్ తోటలో నీటి, ఎరువుల వాడకం, కలుపు యాజమాన్య పద్దతులు మరియు కొత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుంచి వివరించారు. మామిడిలో గత సంవత్సరం అధికంగా కాల్తార్ వాడిన తోటల్లో మరియు ఈ సంవత్సరం మే నెలలో, జూన్ నెలలో కాల్తార్ వాడినా తోటలో అధిక వర్షాలు పడడం వల్ల అక్కడక్కడా పూతలు రావడం గమనించడం జరిగింది. వచ్చిన పూతలు కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించక రాలిపోవడం జరిగింది. అని తెలియజేశారు రైతులు అధికంగా పూతలు వచ్చినట్లుగా గమనిస్తే అధికారులను సంప్రదించి తగు యాజమాన్య పద్దతులు పాటిస్తే పూతలు పిందెగా మరి పంటను తీసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్, సిహెచ్.నాగరాజు

**అమరచింత సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ముందు జాగ్రత్తగా ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమర చింత మున్సిపల్ కమిషనర్, సిహెచ్.నాగరాజు ప్రజలను కోరారు. శుక్ర వారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డులో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వార్డులలో ఉన్న సామూహిక మరుగు దొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే రహదారిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇంటింటికి తిరుగుతూ డ్రమ్ములు,టైర్లు, పాత కూలర్లలో నిల్వ ఉన్న నీటిని సిబ్బంది చల్లారు. ప్రతి ఒక్కరూ రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మెప్మా జిల్లా కోఆర్డినేటర్, యువరాజు, మున్సిపల్ మేనేజర్ యూసుఫ్, ఆర్పీలు ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డులో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**నవాబుపేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల ప్రారంభంలో మండల విద్యాధికారి నాగ్య నాయక్ అన్నారు. మండల స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవాబుపేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం బాలురకు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు 14 సం లకు 17 సం.లోపు ఉన్న బాల,బాలికలకు నిర్వహించడం జరిగింది. బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు 14 సం.లోపు 17 సం.లోపు ఉన్న బాలికలకు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ రంగాల ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో జయరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరిక దృఢత్వాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు.

## స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఆరోగ్య కరమైన మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం సందర్భంగా శ్రీరంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా దంత వైద్య నిపుణులు డా. నరేష్ శ్రీరంగాపూర్ మండలంలో పంటి సమస్యతో బాధపడుతున్నటువంటి 35 మందిని పరీక్షి ంచి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిహెచ్‌సి డా. రాముడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా తేదీ 22.09. 2025 సోమవారం రోజు గైనకాలజిస్ట్, 24.09.2025 బుధవారం రోజు చర్మవ్యాధి నిపుణు లు,26.09.2025 శుక్రవారం రోజు మానసిక వైద్య నిపుణుల క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇట్టి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డా.రాములు తెలియజేయడం జరిగింది.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన ముడుమల్ బాలికలు

**కృష్ణ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 14న మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాలికల ఎంపికలో కృష్ణ మండలం ముడుమల్ ఉన్నత పాఠశాల బాలికలు శిరీష,అంబిక, అక్షయ,త్రివేణి, వైశాలి పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బాలికలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం కృష్ణ మండల కేంద్రంలో జరుగుచున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ యందు బాలికలను శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను అందుకు కృషి చేసిన పిఈటి మీనా కుమారుని, కృష్ణ మండలం ఎంఈఓ నిజాముద్దీన్, బి.గోపాలం, ఉపాధ్యాయ బృందము తల్లిదండ్రులు అభినందించారు.


షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాలికలు

## శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సై రాక

**శ్రీరంగాపూర్,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా హిమబిందు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రామకృష్ణ గద్వాల జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఫిర్యాదుదారులకు సరైన న్యాయం అందించడానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.


నూతన ఎస్సై హిమబిందు

### మండలానికి వచ్చే యూరియాలో

# నాయకుల హుకుం.. మా కోట మాకు ఇవ్వాలి

**ఖిల్లా గణపురం సెప్టెంబర్ 18, ప్రభాత వార్త;** మండలానికి వచ్చే యూరియాలో తమ కోట తమకు ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు అనధికారికంగా హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సన్న చిన్న కారు రైతులు ప్రతిరోజు వందల సంఖ్యలో యూరియా కోసం మండల కేంద్రానికి వచ్చి నిరాశతో వెళుతున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం స్థానిక రైతు వేదిక దగ్గర పలువురు రైతులు చర్చించుకుంటున్న విషయం వార్త దృష్టికి వచ్చింది ప్రతి రెండు మూడు రోజులకు ఒసారి వచ్చే యూరియాలో అధికార పార్టీ నాయకులు ఒక్కో లారీ యూరియా లోడు నుండి 60 నుండి 100 సంచులకు పైగా యూరియాను అధికార పార్టీ నాయకులు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మిగతా యూరియాను మండల వ్యవసాయ అధికారులు తేదీల వారీగా పంపిణీ చేస్తున్నారని వ్యవసాయ అధికారులు జారీ చేసిన టోకెన్లు ముగిసిన కూడా స్టాక్ పాయింట్లలో యూరియా ఉండటంతో పలువురు రైతులు మిగతా యూరియా ఎవరికి ఇస్తున్నారని వాకప్ చేశారు. ఇటీవల మన గ్రోమోర్ సెంటర్లో 340 యూరియా లోడ్ తో లారీ రావడంతో 280 బస్తాలకు మాత్రమే టోకెన్లు రాసి మిగతా 60 బస్తాలు అధికార పార్టీ నాయకులు తరలించుకుపోయినట్టు తెలుస్తోంది ఎక్కడ అనుమానాలు రాకుండా వచ్చిన యూరియాకు గతంలో ఇచ్చిన టోకెన్లతోపాటు అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు 60 నుంచి 100కు పైగా టోకెన్లు అదే తారీకుతో వ్యవసాయ అధికారులతో టోకెన్లు రాయించి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై కొంతమంది రైతులు వ్యవసాయ అధికారులను నిలదీయగా తమ పరిస్థితి ఎవరికిచెప్పుకునే పరిస్థితిలో లేదని మేము మాత్రం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే యూరియాను రైతులకు సరఫరా చేస్తున్నట్లు చెపుతున్నారని వాస్తవానికి మండలానికి వచ్చిన యూరియాలో ఇప్పటివరకు వేల బస్తాలు తరలించుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారులు పట్టించుకుని సన్న చిన్న కారు రైతులకు సరిపడు యూరియా అందజేయాలని కోరుతున్నారు.

**సన్న చిన్న కారు రైతులకు దొరకని యూరియా**


రైతు వేదిక దగ్గర యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

## మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### స్వస్త్ నారి శసక్త్ శిబిరంలో వైద్య సిబ్బంది

**నవాబుపేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో జరిగిన స్వస్తినారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్వస్థనారి సశక్త్ జాతీయ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈప థకానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. ఈసందర్భంగా మహిళలకు నిర్వ హించిన వైద్య శిబిరంలో గుండె జబ్బులు, మధుమేహం,కాన్సర్, కంటి పరీక్షలు తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. డా. సౌమ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ 88 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తంగా 129 మంది రోగులకు వైద్య సేవలు అందించారని స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. శ్రావణ్ కుమార్ తెలియజేశారు. పోషకాహారం తీసుకోవాల్సిన అవశ్యకతపై గర్భిణు లకు అవగాహన కల్పించి అవసరమైన చికిత్సలు చేసి మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యానికి కావాల్సిన పౌష్టికాహారం తీసుకోనేల చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్ ఎంపీడీవో నాగ్య నాయక్ ఎంఈఓ వైద్య సిబ్బంది డా. శ్రీజ, రాములు, బాలమ్మ, దేవదాసం, శ్రీనివాసులు, జయశీల, రాజరాజేశ్వరి సూపర్‌వైజర్లు రాఘవేందర్, భవాని సింగ్, శరభ లింగం, శ్రీనివాసులు, సువార్త, శారద, లక్ష్మీ దేవమ్మ, సంతోష, భాగ్యలక్ష్మి, జ్యోతి, వసుంధర, పుష్పలత, రాములమ్మ, రమాదేవి, కవిత, పుష్పమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు విద్యార్థులతో నిరసన

**వనపర్తి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచే స్తున్న డైలీ వేజ్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారికి మద్దతుగా వనపర్తి జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహం నందు విద్యా ర్థులతో ఎస్ఎఫ్ఐ నేతలు నిరసనతెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల నుంచి గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి సమస్యలు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులే వంటలు చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికులతో చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల విద్యార్థులను సమీకరించి వారికి మద్దతుగా ఆందోళన పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్,ఈశ్వర్, మనోజ్ ,మహేష్, శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన వసతి గృహం ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## కేజీబీవీ వర్కర్స్ ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

**దామరగిద్ద, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** అతితక్కువ వేతనాలతో, ఎలాంటి ఉద్యోగ భద్రత లేని వెట్టిచాకిరీ చేస్తున్న కెజిబివి పాఠశాలలో పని చేస్తున్న కార్మికులు టీయుసిఐ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఛలో హైదరాబాద్ (ఎస్‌పిడి కార్యాలయం) ముట్టడికి దామరగిద్ద కెజిబివి కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని టీయుసిఐ దామరగిద్ద కస్తూర్బాలో కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది. ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచర్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.నరసింహ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్సిములు ఈ సందర్భంగా మాట్లాడుతూ కెజిబివి పాఠశాల కార్మికులు చాలీ చాలని వేతనాలతో పని చేస్తూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ళ తరబడి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్పకుండ రెగ్యులర్ చేస్తాము, వేతనాలు పెంచుతాము అని ఆనాడు మాట ఇచ్చింది. నేడు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావొస్తున్న మనగురించి పట్టించుకోవడం లేదు అన్నారు. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు పని చేస్తున్నాము అయినా పది, పదిహేను వేలకంటే ఎక్కువ వేతనాలు ఇవ్వడం లేదు అన్నారు. విషయాలు అధికారులకు, ఎమ్మెల్యే, మంత్రులకు కలిసి మొరపెట్టుకున్న కనీసం మాట్లాడడం లేదన్నారు. ఏ సమస్య అయినా పోరాటాల ద్వారానే పరిస్కారం అవుతుంది. అందరూ హైదరాబాద్ ఎస్‌పిడి కార్యాలయానికి తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక, లక్ష్మి మ్మ, వెంకటమ్మ, పద్మమ్మ, లలిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

**నారాయణ పేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో శుక్రవారం జరగనున్న ప్రజాదర్బార్ ప్రజావాణిలో సమస్యలను విన్నవించేందుకు బయలుదేరిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులను ఇళ్ల దగ్గరే అరెస్టు చేయడాన్ని ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి బండమీది బలరాం ఖండించారు. జిల్లాల పరిధిలో అంగన్వాడీ టీచర్ల పుష్ప,కళావతి,అంగన్వాడి సెంటర్ లోనే అరెస్టు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిరంకుశత్వాన్ని తలపిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రీ ప్రైమరీ స్కూళ్లు పీఎం శ్రీ విద్యను విద్యాశాఖకు అప్పగించడం వల్ల అంగన్వాడీ కేంద్రాలు మూతపడే ప్రమాదం ఉందని వాటిని ఐసిడిఎస్ పరిధిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ.18 వేలు ఇప్పటికీ అమలు కాలేదని రిటైర్మెంట్ బెనిఫిట్ జీవో నం 8లో మార్పులు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుండా అంగన్‌వాడీ టీచర్లను అక్రమంగా అరెస్టులు చేసి గృహనిర్బంధాలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రజా పాలన అంటున్న రేవంత్ రెడ్డి పాలనకు ఇది తగదని సిఐటియు నేతలు విమర్శించారు.

## ఊట్కూర్ మండలంలో బీఎల్‌ఓలకు ఓటర్ జాబితాలపై ప్రత్యేక శిక్షణ

**ఊట్కూర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీఎల్‌ఓలు) ఓటర్ జాబితాలపై శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరానికి తహసీల్దార్ చింత రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ – ఓటర్ జాబితాలు ఎన్నికల నిర్వహణలో కీలకం. ప్రతి బీ.ఎల్.ఓ తమ పరిధిలోని ఓటర్లను కచ్చితంగా నమోదు చేసి, ఎటువంటి తప్పులు లేకుండా జాబితాలను సిద్ధం చేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు కావడం నిర్ధారించాలి. ఎవరూ మినహాయింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని తెలిపారు. అలాగే ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, కొత్తగా ఓటర్ అవుతున్న యువతిని నమోదు చేయడం, చిరునామా మారిన వారు లేదా మృతుల వివరాలు సవరించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. శిక్షణా కార్యక్రమంలో బీఎల్‌ఓలకు ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందించడంతో పాటు, ఓటర్ స్లిప్ పంపిణీ విధానం, జాబితా పరిశీలన, సవరణలు వంటి అంశాలను వివరించారు.


బిఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం


భూత్పూర్ పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పీఎస్‌పి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

## భూత్పూర్ పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**భూత్పూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శుక్రవారం భూత్పూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. పీహెచ్‌సీలో అత్యధికంగా పదకొండు సురక్షిణ కాన్పులు జరిపి రాష్ట్రంలోనే తమ పీహెచ్‌సీ నాల్గొ స్థానంలో నిలించిందని ఇక్కడి ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలుపగా, కలెక్టర్ పీహెచ్‌సీ వైద్య అధికారులు,సిబ్బంధిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యునాని వైద్యులు డాక్టర్ జహిరొద్దిన్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుధాకర్ ఇతర వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.


ఉమ్రాయాత్రలకు బయలుదేరే వారిని మసీదులో సన్మానిస్తున్న దృశ్యం

## ఆత్మకూరులో ఉమ్రా యాత్రికులకు ఘన సన్మానం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణాన్ని చెందిన ముస్లిం సోదరులు ముజీబ్, రహమాన్, అబ్దుల్ రెహమాన్ తదితరులు ప్రపంచశాంతి కోరుతూ ఉమ్రాయాత్రకు వెళ్లేందుకు బయలుదేరేవుతుండగా పట్టణానికి చెందిన మదర్స మసీద్ కమిటీ నాయకులు శుక్రవారం రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాఫీజ్ జియా ఒరెహ్మాన్ మసీదులో ప్రపంచ శాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణం నుండి ప్రతి సంవత్సరం వెళ్లే యాత్రికులలో భాగంగా శుక్రవారం రోజు యాత్రకు పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు బయలుదేరడాన్ని పలువురు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు సిరాజ్ అహ్మద్. ముజే బహ్మద్. గాజుల జబ్బర్. రఫిక్. మహమూద్ తదితరులతో పాటుగా పలువురు ముస్లిం మైనారిటీ మరియు మసీద్ మత పెద్దలు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

## రెవెన్యూ అధికారుల పనితీరుపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం

**బాలానగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం తాహసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. రెవె న్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు జిల్లాలోనే అత్యధికం గా బాలానగర్ మండలంలో పెండింగ్ ఉండటంతో రెవెన్యూ సి బ్బంది పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు దారులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. దరఖాస్తులను తొందరగా పరిశీలించి పరిష్కరించాలని, లేనియెడల చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## ఈఎన్‌టి రోగులకు వైద్య పరీక్షలు

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో మహిళా ఆరోగ్య భరోసా స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవా రం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి చెవి, ముక్కు, గొంతు సమస్యతో వచ్చిన 120 మంది రోగులకు ఈఎన్‌టి వైద్యులు రామకృష్ణ వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 20 మంది రోగులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా. శిరీష, వైద్య సిబ్బంది, ఆర్‌బిఎస్‌కె సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చిన్న చింతకుంట,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మండలంలోని లాల్ కోట చౌరస్తాలో గల గౌతమి మోడల్ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోని చిన్నారులు వివిధ పూలతో అలంకరించిన బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు వేస్తూ సరదాగా గడిపారు. ప్రకృతి పండుగ అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే మిన్నగా ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అన్నారు. ఉపాధ్యాయుడు ప్రొఫెషన్‌కే ప్రొఫెషనర్ ఉపాధ్యాయుడని పేర్కొన్నారు.

**అందరి మన్నల్ని పొందినవాడే నిజమైన ఉపాధ్యాయుడు : జిల్లా అకాడెమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్...** సమాజంలోని అందరి మన్నల్ని పొందినవాడే నిజమైన ఉపాధ్యాయుడని సత్తూర్ బాలరాజు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరైన జిల్లా అకాడెమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఏఎంఓ సత్తూర్ బాలరాజుగౌడ్ మద్దిగట్లలో తాను పనిచేస్తున్న యుపీఎస్‌లో విద్యార్థుల్ని ఉత్తములుగా తీర్చిదిద్దారని, గ్రామంలోని అందరితో కలుపుగోరుతనంగామసలుకుంటూ పాఠశాలఅభివృద్ధికి ఎంతో కృషిచేశారని కితాబిచ్చారు.

**బాలరాజుగౌడ్ తన సేవల్ని కొనసాగించాలి : మండల విద్యాధికారిణి ఉషారాణి**

మద్దిగట్ల యూపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సత్తూర్ బాలరాజ్‌గౌడ్ పదవీ విరమణ చేస్తున్నప్పటికీ ఈ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, ఇక్కడి గ్రామస్థుల కోరిక మేరకుతన సేవల్ని తిరిగి కొనసాగించాలని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారిణి కోరారు. బాలరాజుగౌడ్ భూత్పూర్ మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. బాలరాజుగౌడ్‌తన శేషజీవితాన్ని ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు.

**ఉపాధ్యాయుడిగా, యూనియన్ అధ్యక్షుడిగా బాలరాజుగౌడ్ సేవలు ప్రశంసనీయం**

**-పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్**

ఉపాధ్యాయుడిగానే కాకుండా పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడిగా సత్తూర్ బాలరాజుగౌడ్ సేవలు ప్రశంసనీయమని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్ అన్నారు. జిల్లాలో పీఆర్‌టీయూ టీఎస్ సమర్థవంతంగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో సఫలీకృతమౌతోందని అన్నారు.

**పిల్లలు చక్కగా చదివితేనే ఉపాధ్యాయుడికి మంచి పేరు : పదవీ విరమణ సన్మాన గ్రహీత సత్తూర్ బాలరాజుగౌడ్...** ఏదేని పాఠశాలలో పిల్లల సత్ప్రవర్తన ఉపాధ్యాయుడిపైనే ఆధారపడి ఉంటుందని పదవీ విరమణ సన్మాన గ్రహీత సత్తూర్ బాలరాజుగౌడ్ అన్నారు. ఎనిమిదేళ్ల పాటు మద్దిగట్ల గ్రామ పెద్దలు, రాజకీయ పెద్దలు, విద్యార్థుల తల్లితండ్రుల సహకారంతోనే ముందడుగు వేయగలిగానని అన్నారు. పిల్లలే దేవుళ్లు కాబట్టి పిల్లల్ని బాగుచేయడం, విద్యాబుద్ధులు నేర్పడం ప్రతి ఉపాధ్యాయుడు లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మద్దిగట్ల యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు గోపాల్ అధ్యక్షతన జరిగినఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు బుచ్చారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ప్రసంగించగా, భూత్పూర్ సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, భూత్పూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపిపి సత్తూర్‌చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచిసత్తూర్ నారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీలు తమన్నగౌడ్, మేకల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయ కుడు కూచుకూళ్ల రవీందర్‌రెడ్డి, లతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కడప వెంకటనారాయణ, కృష్ణ, సరేష్‌గౌడ్, యాదయ్య, సాయి రాంరెడ్డి, నరేందర్, బాలుయాదవ్, ఖాదరయ్య, పురేందర్‌రెడ్డి తదితరులతో పాటు భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆనందమ్మ, యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు రేవతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది నిర్లక్ష్యం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అడవి మార్గమధ్యం లో మృతదేహాన్ని వదిలేశారు. దీంతో మృతదేహాన్ని ఆటోలో తరలిం చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ సంఘటనపై అధికా రులకు తెలియజేసిన పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు మృతదేహాన్ని ఈర్లపెంటకు తరలిం చేందుకు ఎవ్వరు కూడా ముందుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులే స్వంత ఖర్చులతో స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్ళెందుకు ఏర్పాట్లు చేసుకొని అంత్యక్రియలు చేశారు. గిరిజనులపై వివక్ష చూపుతున్నారని అధికారులపై మండిపడుతున్నారు.

## కబేళాలకు తరలిస్తున్న ఆవుల పట్టివేత : కేసు నమోదు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మన్యం జిల్లా నుండి హైదరాబాద్‌లోని కబేలకు తరలిస్తున్న ఆవులు 25, కోడెదూడలు 46లను మండలంలోని ఇప్పపహాడ్ శివారుగుండా కంటైనర్‌లో తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఒకే కంటైనర్లో 71 ఉండటంతో వాటిలో కొన్ని తీవ్రగాయాలు కావడంతో పాటు మరికొన్ని ఆస్మారక స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసు సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు సిబ్బంది, ప్రశాంత్, వెంకన్న ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి కల్వకుర్తి సీఐనాగార్జున చేరుకొని మండల పశువైద్యాధికారి రాజేష్‌తో ఆవులు, కోడెదూడలను పరిక్షింపజేశారు. అనంతరం కల్వకుర్తి మండలంలోని రాచూర్‌లో నిర్వహిస్తున్న గోశాలను తరలించి, పట్టుబడ్డ కంటైనర్‌ను పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆవులను తరలిస్తున్న కంటైనర్ డ్రైవర్ హర్యానకు చెందిన శకీల్, ఆంధ్రప్రదేశ్ కు చెందిన దుర్గా, లవరాజు, అప్పలరాజులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ అంజనేయులు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పట్టించుకునే వారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు మైన్స్ అధికారులు రెవెన్యూ పోలీసు అధికారులు పట్టించుకో ని ఇసుక తరలింపును అడ్డుకోవాలని, మండలంలో మైన్స్ అధికారులు గుర్తించిన అంతాయపల్లి వాగు నుండి ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేయాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణా తో పై భాగాన ఉన్న మా పొలాలన్నీ కోతకు గురవుతున్నాయని భూములు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా తాము చెప్పినా కూడా యంత్రాల యజమానులు ట్రాక్టర్ యజమానులు పట్టించుకోవడంలేదని ఇట్టి విషయంలో రైతులే తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారని చెప్పారు.

## భూభారతిలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**ఏఐయుకేఎస్ మండల అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలకృష్ణ**



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** భూ భారతిలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐయుకేఎస్ మండల అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలకృష అన్నారు. శుక్రవారం నారాయణపేట మండల వ్యాప్తంగా రైతులు పెండింగ్లో ఉన్న భూభారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలనిడిమాండ్ చేస్తూ నారాయణపేట మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడం కోసం రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, అలాగే మండల వ్యాప్తంగా రైతులకు సరిపడా యూరియాను కూడా సరఫరా చేసే విధంగా బ్లాక్ మార్కెట్లో తరలిపోకుండా చూడాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎం.సుభాష్, మండల నాయకులు కృష్ణ, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ బిల్డింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న స్పాట్ బిల్లింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం స్మార్ట్ బిల్డింగ్ కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఈ, డిఈ, ఏడిలకు వినతి పత్రం అందజశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు కలిసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గత 20సంవత్సరాలుగా ఎలాంటిఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంతో ఉద్యోగాలు చేస్తున్నామని మాలాంటి వారికి వెంబడి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఇలా అయితే కుటుంబ జీవనం ఎలా గడుతుందని ఆవేదన చెందారు. ఇంకా దీనికి తోడుస్పాట్ బిల్లింగ్ రోజులు కూడా తగ్గించడంవలన ఇంకాజీతంతగ్గిపోయి మాకుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నామని అన్నారు, కనీసం 30రోజులు స్పాట్ బిల్లింగ్‌రోజులుపెట్టాలని డిమాండ్ చేశారు, ఎన్నో సంవత్స రాలుగా నమ్ముకొని ఉద్యోగాలు చేసుకుంటున్నామని ఇప్పటికైనా మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు, ఒకవేళ మాకు ఉద్యోగభద్రత కల్పించకపోతే, పూర్తిగా స్వచ్ఛందంగా విధులు బహిష్కరించేందుకు కూడాసిద్ధంగా ఉన్నామనివారు అన్నారు, ప్రభుత్వం మా సమస్యలపై స్పందించాలన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**2002-2025 ఓటరు జాబితాల**

# సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- వీసీలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్19 ప్రభాతవార్త:** 2002-2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి అదనపు కలెక్టర్ అమరేందర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002-2025 ఓటరు జాబితాల సరి పోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4కేటగిరీలుగా విభజించి తదనుగుణంగా నిర్దేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కేటగిరీ ఎలో 2002-



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

2025 రెండింటి జాబితాలోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు. కేటగిరీ బి 2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి.. సమర్పించాలని తెలిపారు . కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి 2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై సమీక్ష

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్19 ప్రభాతవార్త:** శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నిర్వహించిన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపుపై అధికారులు మరియు సంబంధిత శాఖలతో సమగ్ర సమీక్ష చేపట్టారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా సాగేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనుల పురోగతిపై మండలాల వారీగాఎంపీడీవోలు, ఎంపీఓలు, హౌసింగ్ విభాగానికి చెందిన ఏఈలు, ఏపీఓలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన ఇళ్ల నిర్మాణాలు వివిధ కారణాల వల్ల ప్రారంభంకాని చోట్ల, అర్హులైన కొత్త లబ్దిదారులను గుర్తించి ఇళ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమాచారం ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందరూ తమ ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సమస్యలు ఎదుర్కోకుండా సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను గుర్తించి జాబితాలు తక్షణమే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకునేరుగా ఉపయోగపడే ప్రభుత్వ పథకాలు ఆలస్యమవుతున్నాయనిఆందోళన వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలు తీసుకుని పని తీరులో మార్పు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ సంగప్ప, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**◆ సీఐ శివకుమార్**

**ఆత్మకూర్ సెప్టెంబర్ 19, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో పాఠశాల దశ నుండే విద్యార్థి విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సూచించారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు ఆత్మకూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శివకుమార్ మాటాడుతూ ముఖ్యంగా విద్యార్థుల కంటే విద్యార్థినిలు ఫోక్స భ చట్టం, బాల్య వివాహాలు తదితర చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉంటేనే సమాజ మార్పుకు దోహదపడిన వారవుతారని ఆయన అన్నారు. గత కొద్ది రోజులుగా సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు భక్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న విషయాన్ని పురస్కరించుకొని ప్రత్యేకించి విద్యార్థులకు సీఐ పలు విషయాలు వెల్లడించారు. స్థిరమైన మనస్తత్వంతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుతోనే జీవితాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోగలుగుతారని అంతేకాకుండా సమాజ మార్పుకు కూడా తోడ్పడినట్టు భావించాల్సి వస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయ బృందం, ఆత్మకూరు ఎస్సై నరేందర్ , తదితరులతో పాటుగా పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శివకుమార్

## అండర్17 ఎస్‌జిఎఫ్‌లో ఊట్కూర్ హైస్కూల్ విద్యార్థులు ఘన విజయం



విజేతలుగా నిలిచిన విద్యార్థులు

**ఊట్కూర్, సెప్టెంబరు 19ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో అండర్17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) సెలక్షన్ గేమ్స్ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో ఉట్కూర్ బాలుర హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. క్రీడల విభాగంలో ఉట్కూర్ జట్టు కబడ్డీలో అద్భుత ప్రతిభ చూపి మొదటి బహుమతిని గెలుచుకుంది. అలాగే ఖోఖో పోటీల్లో కూడా ఉత్సాహంగా పోటీ పడి రెండో బహుమతిని సాధించింది. విద్యార్థుల ఈ విజయం పాఠశాలకు గర్వకారణమైంది. విజేతలకు నిర్వాహకులు ఘనంగా ట్రోఫీలుఅందజేశారు. నిర్వాహకులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ గ్రామీణ ప్రాంతాల నుండి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారు. రాబోయే జిల్లాస్థాయి పోటీలలోనూ విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## బీటీ రోడ్డును పరిశీలించిన ఏఈ



**వెల్దండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కొట్ర గ్రామానికి వెళ్లే బిటి రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రజలు, ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సోమవారం ప్రజావాణిలో బిజెపి మండల పార్టీ మాజీఅధ్యక్షులు జూలూరి బాలస్వామి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. శుక్రవారం రోడ్డును పంచాయతీరాజ్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి కొట్ర గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డును పరిశీలించారు. ఏఈ మాట్లాడుతూ రహదారి స్థితిగతులను అధికారులదృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో లాలుప్రసాద్, పరమేష్, జంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి మురళీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో బ్యాటరీ లేదా మానవ సహిత ఆపరేటర్ స్ప్రేయర్స్ వెయ్యి రూపాయల సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో 111 జనరల్, 14ఎస్టీ, 23ఎస్సీలకు, రు.10వేల సబ్సిడీతో 19జనరల్, 4ఎస్సీ, 2ఎస్టీలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలతో సంబంధిత మండల కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారిని ఈ నెల 24లోపు కలిసి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## దోరేపల్లి మణెమ్మకు ఘన నివాళి

**అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



మణెమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దోరేపల్లి రవిందర్ మాతృమూర్తి దోరేపల్లి మణెమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జడ్చర్ల పట్టణంలో వారి ఇంటికి చేరుకుని మణెమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని అనంతరం దోరేపల్లి రవిందర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు

**- నాగర్‌కర్నూల్ డీఈవో రమేష్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్

**వెల్దండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** గ్రామాలలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం వివోఏ మహిళ సమైక్య సిసిలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డీఈఓ రమేష్ పాల్గొని మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల్లో గుర్తించిన నిరక్షరాస్యులందరికి విద్య అందించే విధంగా కృషి చేయాలన్నారు. వాటికోసం ఉల్లాస్ అనేయాప్‌ని డౌన్లోడ్ చేసుకొని అందులో వచ్చే సమాచారంతో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, ఏపీఎం శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆర్పీలు రాఘవేందర్, రాజు, వివిధ పాఠశాలల చెందిన ఉపాధ్యాయులు వివోఏలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**వెల్దండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** అనారోగ్యాన్ని గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మండల పరిధిలోని దుబ్బ తండాకు చెందిన జర్పుల వసంతకు రూ.22,500లు, స్వప్నకు రూ.12,500, భవానికి రూ.15వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో దుబ్బ తండ శ్రీను నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎంఆర్ నిర్ణిత గడువులో ఎఫ్‌సిఐకి అప్పగించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే మిల్లర్లు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థం, ఇప్పటివరకు డెలివరీ చేసిన బియ్యం వివరాలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిప్యూటీ మేనేజర్ జగన్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ సైతంపాల్గొన్నారు. ధాన్యం సేకరణ సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంలో వారి పాత్ర ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ వివరించారు. సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ డెలివరీలలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం చాలా అవసరమని, దీనివల్ల సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



మొక్క నాటుతున్న డిఐజి

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

డిఐజి క్రిమినల్ కేసు ల్లో దర్యాప్తు వేగం పెంచాలి మహిళలపై నేరాలు డ్రగ్స్-గంజాయి సైబర్ నేరాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలి ఫిర్యాదుదారులతో మర్యాదగా బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలి రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాద హాట్‌స్పాట్‌లలో ముందస్తు చర్యలు తీసుకోవాలి పోలీసులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలి అని డిఐజి చౌహాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, సైదులు, రామ్‌లాల్, రాజేందర్ రెడ్డి. ఎస్సైలు బాలరాజు, విజయ్‌కుమార్, రాముడు, నరేష్, పురుషోత్తం, సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను బయటికి పంపే హక్కు కాంగ్రెస్ నాయకులకు ఎవరిచ్చారు?

- ◆ కాంగ్రెస్ నాయకుల చర్యను ఖండిస్తున్నాం
- ◆ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్

**నారాయణపేట, సెప్టెంబరు19 ప్రభాతవార్త :** నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీసం టాయిలెట్లు కూడా కట్టించలేని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ప్రోటోకాల్ గుర్తు చేసుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. పేట పట్టణంలోని ఎర్రగుట్ట సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కాంగ్రెస్ నాయకులు విద్యార్థులను బయటికి పంపి గేట్లు తాళం వేయడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరంగా పిర్యాదు చేయాల్సింది పోయి ఎమ్మెల్యే మెప్పు కోసం బ్యానర్లు చింపి విద్యార్థులపై దౌర్జన్యాలు చేయడం అనాగరిక చర్య అని మండిపడ్డారు. ఒక ప్రభుత్వ అధికారితో ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పించినకాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన తప్పుడుహామీలపై క్షమాపణ చెప్పాలని ఆయనడిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి దౌర్జన్యాలు ప్రజలు సహించరని హెచ్చరించారు.

## ఎస్పీని కలిసి నూతన ఎస్సై కె.హిమబిందు

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన హిమబిందు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవ హరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిమబిందు వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ 2వ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ శ్రీరంగాపూర్‌కు బదిలీపై వచ్చారు. శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు శాంతిభద్రతల పరిరక్షణకు శ్రీరంగాపూర్ మండల ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.